# తొలితరం కమ్యూనిస్టు ఉద్యమనాయకుడు

# భూపతి నారాయణమూర్తికి జోహార్లు

---

తూర్పుగోదావరి జిల్లా తొలితరం కమ్యూనిస్టు నాయకులలో ఒకరైన కామ్రేడ్ భూపతి నారాయణమూర్తి తన నూరవఏట స్వగ్రామమైన మలికీపురంలో అంతిమశ్వాస విడిచారు. నారాయణమూర్తి, ఆయన భార్య కమలమ్మ తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ఉద్యమాలలో భాగస్వాములుగా, ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని నిలిచారు.

1968లో కమ్యూనిస్టు విప్లవకారులవైపు నారాయణమూర్తి నిలబడ్డారు. రచయితలుగా నాటి కమ్యూనిస్టు ఉద్యమ అమరులు కందికట్ల నాగభూషణంవంటి వారి జీవితాన్ని, వీరోచిత కృషిని వెలుగులోకి తెచ్చారు. అణచివేతలు, పీడనలపై సాంఘిక వివక్షలపై ఎన్నో రచనలు సాగించారు. రైతుకూలీసంఘంతో, వివిధ ప్రజాసంఘాల నిర్మాణాలతో నిరంతరం సన్నిహితంగా మెలిగారు. ఆయన మరణానికి రైతుకూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) జోహార్లు తెలుపుతోంది. 21-11-2019న జరిగిన అంతిమయాత్రలో సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యం.ఎస్.నాగరాజు పాల్గొని నివాళులు అర్పించారు.

**యస్.ఝాన్సి**
**రాష్ట్ర అధ్యక్షులు,**
**రైతుకూలీసంఘం(ఆం.ప్ర)**